క్లుప్తంగా

ఉచిత వైద్యశిబిరం

భువనగిరి : మండలంలోని బొల్లేపల్లి గ్రామంలో ఆదివారం ఆర్‌కే ఆస్పత్రి ఆధ్వర్యంలో పల్లె పల్లెకు వైద్యం కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశా రు. అనంతరం డాక్టర్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలన్నారు. కార్యక్ర మంలో ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భువనగిరి : మండలంలోని బస్వాపురం గ్రామ గౌడ్ సొసైటీ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మచ్చ బిక్షపతి, ఉపాధ్యక్షుడిగా దూసరి మైసయ్య, కోశాధికారిగా మచ్చ వెంకటనరసయ్య, డైరెక్టర్లుగా బబ్బూరి రాములు, బాలయ్య, భాస్కర్, రాంపల్లిభాస్కర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి



ప్రచారం నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో మార్చి 1, 2తేదీల్లో నిర్వహించనున్న సీపీఎం జిల్లాస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం సీపీఎం నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రకమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తున్న ఘనత సీపీఎంకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గూడురు అంజిరెడ్డి, మంచాల మధు, పత్తి భిక్షపతి, అందెల యాదగిరి, పగిళ్ల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పులి సరోత్తం రెడ్డిని గెలిపించాలని ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మోత్కూరు : ఉమ్మడి నల్లగొండ – వరంగల్ – ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులి సర్వోత్తమ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో ఆదివారం బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయుల ఇళ్లకు వెళ్లి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గూదె మధుసూదన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి గుంటి సతీష్, గణేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ వైస్ చైర్మన్‌కు సన్మానం



శ్రీశైలంను సన్మానిస్తున్న కాలనీవాసులు

చౌటుప్పల్ : మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంను ఆదివారం 19వ వార్డు పరిధిలోని భవానీనగర్‌కు చెందిన పలువురు నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అన్నెమోని గోవిందరాజు, మామిడి రాములు, అన్నెమోని పాండు,సురేష్,శివాజీ, మొగుదాల రాఖేష్, సంతోష్, శివ, మురళి, రఘుపతి, గఫార్, రోహిత్, శివకుమార్, అజయ్, సాయి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల ప్రతిష్ఠాపన



శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి

వలిగొండ : మండలంలోని ఆరూరులో నూతనంగా నిర్మించిన శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయ సముదాయంలో ఆదివారం శ్రీ గణపతి, సుబ్రహ్మణ్య, నవగ్రహ, శివలింగ, సందివాహన సహిత, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన వేడుకలు వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ సర్పంచ్ చిట్టెడి జయమ్మ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మత్స్యగిరి ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భూక్యా భీమానాయక్, చిట్టెడి వెంకట్రాంరెడ్డి, బండి రవి, బండారు నర్సింహా రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నెరవేరిన బీటీ రోడ్డు కల

- కాచారం- పెద్దకందుకూరు బీటీరోడ్డు నిర్మాణ పనులు పూర్తి
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



పూర్తయిన కాచారం-పెద్దకందుకూరు బీటీ రోడ్డు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని కాచారం, కుమ్మరిగూడెం, యాసోజిగూడెం, బాహుపేట, తాళ్లగూడెం, పెద్దకందుకూరు గ్రామాల ప్రజల దశాబ్దాల కల నెరవేరింది. ఆయా గ్రామాల ప్రజలు యాదగిరిగుట్ట మండలానికి వెళ్లేందుకు సరైన రోడ్డు మార్గం లేక ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నారు. ఆయా గ్రామాల మీదుగా మండల కేంద్రం చేరేందుకు ఉన్న సుమారు 4.85 కిలోమీటర్ల మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా మార్చేందుకు ప్రభుత్వాలకు దశాబ్దాల కాలమే పట్టింది. ప్రభుత్వాలు ఎన్ని మారిన ఆయా గ్రామాల ప్రజలు మాత్రం సరైనా రోడ్డు మార్గం లేక పడరాని పాట్లు పడ్డారు. ఎట్టకేలకు ఈ మార్గంలో చేపట్టిన బీటీరోడ్డు పనులు ఇటీవల పూర్తయ్యాయి.

రూ.2.89కోట్లతో..

కాచారం గ్రామ పరిధి నుంచి వయా బాహుపేట, తాళ్లగూడెం పెద్దకందుకూరు గ్రామాల వరకు దాదాపుగా 4.85 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి గత ప్రభుత్వం రూ. 2.89 కోట్లు మంజూరు చేసింది. 2022లో బీటీ రోడ్డు పనులను అప్పటి ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. ఎట్టకేలకు ఇటీవల రోడ్డు పనులు పూర్తయ్యాయి. మట్టి రోడ్డు బీటీ రోడ్డుగా మారడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బీటీ రోడ్డు నిర్మాణంతో ఆయా గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి చేరుకునేందుకు ఇన్నేళ్లు పడిన ఇబ్బందులు తీరతాయని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఇబ్బందులు తీరుతాయి



కాచారం- పెద్దకందుకూరు సరైన రోడ్డు మార్గం లేక ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. ఎట్టకేలకు ఈ మార్గంలో చేపట్టిన బీరోడ్డు పనులు ఇటీవల పూర్తయ్యాయి. బీటీ రోడ్డు నిర్మాణంతో సుమారు ఎనిమిది గ్రామాల ప్రజల ఇబ్బందులు తీరనున్నాయి.

– చీర శ్రీశైలం, మాజీ ఎంపీపీ

సంతోషంగా ఉంది



దశాబ్దాలుగా బీటీ రోడ్డు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఈ రూట్లో బీటీ రోడ్డు నిర్మించడం సంతోషంగా ఉంది. వివిధ పనుల కోసం మండల కేంద్రానికి వెళ్లేందుకు సరైన రోడ్డు మార్గం లేక పడి ఇబ్బందులు తొలగుతాయి. రాజపేట మండలానికి వెళ్లడానికి కూడా ఈ మార్గం సుగమంగా ఉంటుంది. తాళ్లగూడెం–పెద్ద కందుకూరు గ్రామాల మధ్య బ్రిడ్జి ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది.

– భీమగాని రాములు, మాజీ సర్పంచ్, పెద్దకందుకూరు

త్రిఫ్ట్ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని వినతి



ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న చేనేత నాయకులు

భూదాన్‌పోచంపల్లి : త్రిఫ్ట్ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని కోరుతూ పలువురు చేనేత నాయకులు ఆదివారం ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, వేముల వీరేశంలను వేర్వేరుగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు మాట్లాడుతూ త్రిప్ట పథకంలో గతంలో చేనేత కార్మికుడితో పాటు ఇద్దరు అనుబంధ కార్మికులు తమ వేతనం నుంచి పొదుపు డబ్బులు కట్టుకునేదని అన్నారు. తాజాగా అభయహస్తంలో భాగంగా అమలు చేస్తున్న నేతన్న పథకంలో కేవలం ఒక అనుబంధ కార్మికుడే నెలకు రూ.600 కట్టుకునేలా నిబంధనలు విధించడంతో చేనేత కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు తడక వెంకటేశం, టై అండ్ డై అసోషియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్, చేనేత జిల్లా అధ్యక్షుడు కస్తూరి భిక్షపతి, పొట్టబత్తిని లక్ష్మన్, బొమ్మ హరిశంకర్, బిట్ల గణేశ్, రుద్ర సూర్యప్రకాశ్, కట్కం శ్యామ్‌సుందర్ పలువురు నా యకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

మోత్కూరు : మండల కేంద్రానికి చెందిన జిట్టా రామచంద్రు దంపతులు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రామచంద్రుతో చదువుకున్న అతడి మిత్రులు ఆదివారం ఆయనను పరామర్శించారు. రూ.32,116 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పోచం శ్రీనివాస్, వాసం ప్రసాద్, ఆర్.శ్రీనివాస్, చందు, మెరుగు రాజశేఖర్, వెంకటరమణ, అంజయ్య, నర్సింహ్మా, శ్రీశైలం, వెంకట్‌రెడ్డి, నటరాజ్, లక్ష్మయ్య, నర్సింహ రాజు, మురళీ, సత్యనారాయణరెడ్డి, రోజా, దేవేంద్ర పాల్గొన్నారు. మండలంలోని దాచారం గ్రామానికి చెందిన పర్వతం లక్ష్మయ్య ఇటీవల మృతి చెందాడు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్నె జ్యోతి వీరేశం ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షుడు అండెం పిచ్చిరెడ్డి, అధ్యక్షులు సూరారం నవీన్, బాల్‌రెడ్డి, మల్లయ్య, మర్రి లింగయ్య, సజ్జనం సుధాకర్, మహేందర్, రవి, అశోక్, పరమేష్, సురేష్, మల్లేష్, సైదులు, సత్తయ్య, నవీన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

రామన్నపేట: మండలంలోని ఇంద్రపాలనగరంలోని జెడ్పీహెచ్‌ఎస్ 1994–95 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు లక్ష్మీనర్సింహారావు, పద్మయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, తువటం భిక్షపతి, కౌసల్య, నరహరి, వెంకన్న, జనార్దన్, రజాక్, కృష్ణమూర్తిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దొంత వెంకటేష్, సింగన బోయిన రామస్వామి, సబ్బం నరేందర్, పబ్బు నారాయణ, రవ్వ వెంకటేశం, సింగరావు నర్సింహ, వీరేశం, కాటెపల్లి అశోక్, ఎర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్ష



రామన్నపేట : జనంపల్లి గురుకుల పాఠశాల గేట్ వద్ద తల్లిదండ్రులతో విద్యార్థులు



మోత్కూరు : ప్రవేశ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

రామన్నపేట : మండలంలోని జనంపల్లి గురుకుల పాఠశాలలో ఆదివారం జరిగిన గురుకుల ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 192మంది విద్యార్థులకు 191 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇన్విజిలేటర్ల పరీక్షా గదులను కేటాయించడానికి ప్రిన్సిపాల్ రాజా తల్లితండ్రుల సమక్షంలో డ్రా తీశారు. విద్యార్థులను నిర్ణీత సమయానికంటే గంట ముందే పరీక్షా హాలులోకి పంపించారు.

మోత్కూరు : మోత్కూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ సాంఘీక, సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఆదివారం జరిగిన గురుకులాల ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. 99.5 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ ఐ.శారద, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ ఎం.స్వాతి ఒక ప్రకటనలో తెలిపారు.

రాజాపేట : మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన టీజీ సెట్ 2025 సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. 253 మంది విద్యార్థులకు 232 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు పాఠశాల చీఫ్ సూపరింటెండెంట్ వేణుప్రసాద్ తెలిపారు. 23 మంది విద్యార్థులు గైర్హజరైనట్లు తెలిపారు.

ప్రతిఒక్కరికీ కంటి పరీక్షలు చేయిస్తాం : ఎమ్మెల్యే



కంటి పరీక్ష చేయించుకున్న వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దంపతులు

మునుగోడు: వైద్య శిబిరాలు ఏర్పాటు చేయించి నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు చేయిస్తామని, అవసరమైన వారికి వెంటనే ఆపరేషన్లు చేయించి కంటి సమస్యలు లేకుండా చూస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ అన్నారు. ఆదివారం మునుగోడులోని తన క్యాంపు కార్యాలయంలో తన తల్లి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ శంకర కంటి ఆస్పత్రి వైద్యులచే మూడో విడత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ఎమ్మెల్యేతో పాటు అతని భార్య లక్ష్మి హాజరై కంటి పరీక్షలు చేయించుకున్న వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు 1781 మందికి కంటి పరీక్షలు చేయించి 324 మందికి ఆపరేషన్లు చేయించామని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

మునుగోడు పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పరిశీలించారు. శనివారం రాత్రి తన క్యాంపు కార్యాలయంలో బసచేసిన ఆయన ఆదివారం ఉదయం 7 గంటల సమయంలో మండల కేంద్రంలో వాకింగ్‌చేస్తూ ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. అనంతరం రోడ్డు పక్కనే ఉన్న హోటల్‌లో టిఫిన్ చేసి టీ తాగారు.

కనులపండువగా కల్యాణ మహోత్సవం



భువనగిరి : భక్తులకు తాళిబొట్టు చూపిస్తున్న అర్చకుడు



రామన్నపేట : కల్యాణంలో పాల్గొన్న భక్తులు

భువనగిరి : పట్టణంలోని శ్రీరాంనగర్‌లోని గోవింద దేవాలయంలో ఆదివారం శ్రీ లక్ష్మీ ఆది భూ వరాహ స్వామి, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

పడమటిసోమారంలో..

బీబీనగర్: మండలంలోని పడమటిసోమారం గ్రామంలో శ్రీలింగబస్వేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం తెల్లవారుజామున స్వామి వారి కల్యాణమహోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారి ఎదుర్కొళ్ల మహోత్సవం నిర్వహించారు. కల్యాణ వేడుకల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పంజాల రామాంజనేయులుగౌడ్, గోళి పింగళ్‌రెడ్డి, పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్, ఆలయ చైర్మన్ బస్వయ్య, ఈఓ నరేందర్‌రెడ్డి, ధర్మకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

వెల్లంకి గ్రామంలో..

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ మహోత్సవాన్ని ఆదివారం కనులపండువగా నిర్వహించారు. గణపతి, నవగ్రహపూజ అనంతరం ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. ఎదుర్కోళ్ల కార్యక్రమం అనంతరం అర్చకులు కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. మహిళలు వడిబియ్యంను సమర్పించారు. వినాయక ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. వేడుకల్లో పద్మశ్రీ పురస్కారగ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య, మాజీసర్పంచ్‌లు కూరెళ్ల నర్సింహాచారి, తాళ్లపల్లి సత్తిరెడ్డి, మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ పున్న రమేష్ అర్చకులు చెన్నోజు వీరాచారి, దైవాదీనం, మదూరి ప్రభాకర్‌రావు, గంజి రంగయ్య, తాటిపాముల స్వామి పాల్గొన్నారు.



బీబీనగర్ : లింగబస్వేశ్వర స్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

కాంగ్రెస్‌లో సేవాదళ్ పాత్ర కీలకం



జెండా ఆవిష్కరిస్తున్న రవికుమార్

భువనగిరిటౌన్ : కాంగ్రెస్‌పార్టీలో సేవాదళ్‌పాత్ర కీలకమని టీపీసీసీ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్ అన్నారు. ఆదివారం భువనగిరి పట్టణంలో కాంగ్రెస్ సేవాదళ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్‌చిస్తీ, పట్టణ శాఖ అధ్యక్షులు కూర వెంకటేష్, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ తయర్, పట్టణ ఇన్‌చార్జ్ సోమర్ రవీందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు సప్పిడి శిరీష, సామల రవీందర్, కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ అధ్యక్షుడు డాకూరీ ప్రకాష్ పాల్గొన్నారు.

రజకులకు వ్యక్తిగత రుణాలు మంజూరు చేయాలి

బొమ్మలరామారం : రజకులకు వ్యక్తిగత రుణాలు మంజూరు చేయాలని రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడు జూపల్లి శ్రీకాంత్ అన్నారు. మండలంలోని చీకటిమామిడి గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అన్ని రంగాల్లో వెనుకబడిన రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో నాయకులు ముదిగొండ శ్రీనివాస్, ఎడిజర్ల భూపాల్, జూపల్లి భరత్, తునికి మహేష్, జూపల్లి వెంకటేష్, బాలకృష్ణ, అనిల్, జంగయ్య, గణేష్, లింగయ్య, పాపులు, భూములు, నగేష్, రాములు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు ఆలయం ముస్తాబు

- 25నుంచి మహా లింగేశ్వరస్వామి ఆలయ వార్షిక ఉత్సవాలు
- మూడు రోజుల పాటు జరగనున్న వేడుకలు
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ నిర్వాహకులు



ముస్తాబైన మహా లింగేశ్వరస్వామి ఆలయం

ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్‌పేటలో గల శ్రీమహాలింగేశ్వర స్వామి ఆలయం వార్షిక బ్రహోత్మవాలకు ముస్తాబైంది. 25 నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నారు. చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో ఇతర మండలాల నుంచి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు క లుగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాటు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.

ఉత్సవాలు..

25 నుంచి 27వరకు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా మూడు రోజుల పాటు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. 25న గణపతి పూజ. నవగ్రహ, రుద్ర హోమం నిర్వహించనున్నారు. 26న సామూహిక అభిషేకాలు, పంచామృత అభిషేకాలు, రాత్రి పార్వతి పరమేశ్వరుల కల్యాణాన్ని వైభవంగా జరిపించన్నునారు. 27న దూప దీప నైవేద్య సమర్పణ, అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు.

ప్రత్యేక పూజలు నిర్వహిస్తాం



శ్రీమహాలింగేశ్వర స్వామి దేవాలయంలో కొలువైన పరమ శివుడి దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. దేవాలయంలో ప్రతి ఏటా నిర్వహించే బ్రహ్మోత్సవాలతో పాటు శ్రావణమాసం, కార్తీక మాసంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తాం.

– వ్యాస నరసింహమూర్తులు, పురోహితులు

ఏర్పాట్లు పూర్తి చేశాం



దేవాలయ బ్రహ్మోత్సవాలను మూడు రోజుల పాటు నిర్వహించనున్నాం. ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నాం. కాకతీయుల కాలం నాటి ఈ దేవాలయ అభివృద్ధికి దాతలు సహకరిస్తున్నారు. దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం

– బూరుగు వెంకటేష్, దేవాలయ కమిటీ చైర్మన్

చికెన్ దుకాణాలు వెలవెల

- బర్డ్ ఫ్లూ ప్రభావంతో తగ్గిన కొనుగోళ్లు
- మటన్, చేపలకు పెరిగిన డిమాండ్
- ఇదే అదునుగా ధరలు పెంచిన వ్యాపారులు



తంగడపల్లి రోడ్డులో కొనుగోలుదారులు లేక వెలవెలబోయిన చికెన్ దుకాణం



మటన్ దుకాణం వద్ద బారులుదీరిన జనం

చౌటుప్పల్ : చౌటుప్పల్ మండలంలో బర్డ్‌ఫ్లూ ప్రభావంతో ఆదివారం చికెన్ దుకాణాలు వెలవెలబోయాయి. మండలంలోని నేలపట్ల గ్రామంలోని ఓ పౌల్ట్రీ ఫారంలో కోళ్లకు బర్డ్‌ఫ్లూ నిర్ధారణ కావడంతో ప్రజలు చికెన్ తినేందుకు భయాందోళనకు గురవుతున్నారు. ప్రతి సండే కొనుగోలుదారులతో సందడిగా ఉండే చికెన్ దుకాణాలు.. ఈసారి వెలవెలబోయాయి. బర్డ్‌ఫ్లూ కారణంగా చికెన్ ధరలు కాస్త తగ్గినప్పటికీ వినియోగదారులు చికెన్ తినేందుకు ఆసక్తి చూపకపోవడంతో ఆ దుకాణాలు ఖాళీగా దర్శనమిచ్చాయి. చికెన్ దుకాణాల యజమానులు వినియోగదారుల కోసం పడిగాపులు కాశారు. ఇదిలా ఉండగా మటన్ దుకాణాలు, చేపల విక్రయ కేంద్రాల వద్ద జనం బారులుదీరారు. ఇదే అదనుగా భావించిన వ్యాపారులు వాటి ధరలు పెంచి అమ్మకాలు సాగిస్తున్నారు. అమాంతం ధరలు పెంచినా ధరల నియంత్రణపై అధికారులు చర్యలు తీసుకోవ డం లేదని వినియోగదారులు వాపోతున్నారు.

నేడు చికెన్ మేళా

రాజాపేట : మండల కేంద్రంలోని ఎస్‌బీఐ పక్కన సోమవారం చికెన్ మేళా నిర్వహించనున్నట్లు దుకాణాల నిర్వాహకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వెన్‌కాబ్, వెంకటేశ్వర చికెన్ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మేళాలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

• ఆదమరిస్తే అంతే సంగతులు



కాచారం - ఆలేరు వెళ్లే మార్గంలో ఉన్న కల్వర్టుపై ప్రమాదకరంగా ఉన్న గుంత

యాదగిరిగుట్ట మండలంలోని కాచారం నుంచి ఆలేరు మండలానికి వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న కల్వర్టు ప్రమాదకరంగా ఉంది. కల్వర్టుకు ఇరువైపులా సైడ్ వాల్స్ లేకపోవడం, కల్వర్టు మధ్యలో ఏర్పడిన గుంతతో ప్రమాదం పొంచి ఉంది. రాత్రి వేళల్లో ఈ కల్వర్టుపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి కల్వర్టుపై ఏర్పడిన గుంతను పూడ్చడంతో పాటు సైడ్ వాల్స్ నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

– యాదగిరిగుట్ట రూరల్